ప్రకాశం జిల్లా తేది:08.04.2024

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు

ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేసి అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి వంటి మత్తుపదార్థాలు అమ్మకం వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలి, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం (DPL), నాటుసారా (ID Liquor), గంజాయి వంటి మాదకద్రవ్యాల (NDPS) సరఫరా, విక్రయం, ఇతర రాష్ట్రాల అక్రమ లిక్కర్ (NDPL), అక్రమ ఇసుక, గ్యాంబ్లింగ్ వంటి చట్ట వ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలు మరియు తదితర అంశాలకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ కార్యాచరణపై దిశానిర్దేశం చేసేందుకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (SEB) అధికారులతో ప్రకాశం జిల్లా ఎస్పీ గారు సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలోని సెబ్ పోలీస్ స్టేషన్ల వివరాలు, కేటాయించిన సిబ్బంది, స్టేషన్ నిర్వహణ, నమోదైన కేసుల మరియు ఇతర ముఖ్య అంశాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించి ముద్దాయిలను అరెస్ట్ చేసి సకాలంలో కోర్ట్ లో హాజరుపర్చాలని ఆదేశించారు.

జిల్లాలో నాటు సారా తయారీ, రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, నాటుసారా కాచే పాత నేరస్థులపై నిఘా కొనసాగించాలని, గ్రామల్లో నాటు సారా విక్రయాలు కేంద్రాలను గుర్తించి, నాటు సారా తయారీకు వినియోగించే ముడిపదార్దాలను నిర్వీర్యం చేయాలన్నారు. జిల్లాలో నాటు సారా, గంజాయి అక్రమ రవాణా మూలాలను ఛేదించాలని, అమ్ముతున్న వారిపై దృష్టి సారించాలని, నిల్వలను గుర్తించి ఆకస్మికంగా దాడులు జరిపి సీజ్ చేయాలన్నారు.

ఇతర రాష్ట్రాల నుండి NDPL లిక్కర్ జిల్లాలోకి అక్రమంగా ప్రవేశించకుండా గట్టి నిఘా పెంచి చెక్ పెట్టాలని, రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ విస్తృతంగా పెంచి, ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. అక్రమ మద్యం రవాణా, నాటు సారా తయారీ, మాదక ద్రవ్యాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా సమాచార, నిఘా వ్యవస్థలను పటిష్ట పరుచుకోవాలని, పాత కేసుల్లోని నేరస్థులను బైండోవర్ చేయించాలన్నారు. అక్రమ ఇసుకను కట్టడి చేయాలన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా MCC పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలని, ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలన్నారు. ఎవరైనా విధుల్లో నిర్ల క్ష్యం, అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు SEB ES రవి కుమార్, మార్కాపురం AES D.S.దుర్గా ప్రసాద్, CI వంశీధర్, SEB సిఐలు పాల్గొన్నారు.


POLICE





